

మళ్లీ చెప్పిన కథలు

—రావి కొండలరావు

# పాము-సన్యాసి


గ్రామీణ అభివృద్ధి పథకాలు, గ్రామ సంక్షేమం అమల్లో వున్నా ఏ మాత్రం అభివృద్ధీ ఆనవాలైనా లేని ఒక వెనకబడిన గ్రామం. గ్రామంలో ప్రవేశించడానికి దారి సదుపాయం, తెన్ను సహకారం ఏ మాత్రం కూడా లేని పరిస్థితిలో, నేటి భారతావనిలోని అనేక గ్రామాల దుస్థితికి దగ్గరగా నిలబడి వుంది. గ్రామంలో జీవిస్తున్న మానవులు, మృగాలు ఇలాగే మంచి రోజుల కోసం ఎదురు చూసే, నేటి ప్రజానీకంలాగే ఎదురు చూస్తూ కాలక్షేపం చేస్తున్నారు. పలు వంకలుగల కాలి దారిలో డొంక లుండనా- డొంకల మధ్య పురుగుపుట్ట లుండనా- పురుగుపుట్టలుంటే పాము లుండనా! అన్నీ వున్నాయి. గ్రామ 'ప్రవేశ మహాద్వారం' దగ్గరే మహాదర్పం గల ఒక సర్పం వుంది. ఆ పన్నగరాజా ద్వార పాలకుడు కాదు- సంరక్షకుడూ కాదు- మానవ ప్రాణ భక్షకుడు. అటూ ఇటూ వెళ్లే వారినీ వచ్చే వారినీ కాటు వెయ్యడమో, పోటు పొడవడమో చేస్తూ ఆ ప్రాణి గిలగిలా కొట్టుకుంటూ విలవిలా తన్నుకుంటూ వుంటే, ఆ పన్నగ ప్రభువు పన్నుకట్ట కుండా వినోదం పొందే ప్రేక్షక మహాశయుడిలా, ఆనందంతో పడగెత్తి తన గడప మీద చిందులు వేస్తూ వుంటాడు. అసలే ఏ చిన్న వసతీ లేకుండా బాధపడుతున్న ఆ గ్రామ 'బాధా సర్పదష్టులు' నిజంగా సర్పదష్టులవుతున్నారు. ఆ పక్క రావాలన్నా, పోవాలన్నా అందరికీ భయమే. రాత్రీ పగలూ అన్న భేదం లేకుండా, ఆ భుజంగం చాలా నియమ నిష్ఠలతో అక్కడ ప్రాణులకోసం కాపలా కాస్తూ వుంటుంది.

అలా వుండగా, ఒకనాటి సూర్యోదయ కాలంలో ఒక సన్యాసి ఆ గ్రామం వేపు వచ్చాడు. ఆ కుగ్రామీణులంతా అతని ముందు మోకరిల్లి మొరపెట్టుకున్నారు. 'స్వామీ! మేము మా ప్రాణాలన్నీ నిత్యం అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నాం. ఆ పాము మొత్తం మా అందర్నీ చంపాలని నిర్ణయించుకుంది. వచ్చిన వాళ్ళు చావగా, చావని వాళ్లం చావలేక చస్తున్నాం. పోనీ అందరం కలిసి, ఆ పామును కొట్టి చంపేద్దామా అంటే- కూడదంటున్నారు. అసలైన ఆ నాగరాజుని చంపడం బ్రహ్మ హత్య అంటున్నారు. మేమేం చెయ్యాలి? ఎలా బతకాలి? సెలవీయండి" అన్నారు ఆ ప్రజలు కన్నీళ్లతో ఆ యతి పాదాలు కడిగి. ఆ సాధు మహరాజ్ అభయ హస్తం ఇచ్చాడు- "ఏం భయం లేదు. నేనా నాగరాజుతో మాట్లాడతాను." అని గ్రామంలోకి ప్రవేశించబోయి ఆగాడు. అతన్ని చూడ్డంతోనే బుసలు కొడుతూ, విసవిస వచ్చింది పాము కాటు వెయ్యాలని. 'ఆగు' అన్నాడు సన్యాసి. ఆగింది పాము. సన్యాసి వంక భక్తి భావంతో చూసింది.

"చూడు సర్పరాజా! నీకంటపడే మనుషులందరినీ కాటు వేసి చంపుతున్నావట. అది న్యాయమా? భావ్యమా? వాళ్లేం అపకారం చేశారు నీకు? వాళ్ళ గ్రామంలోకి వాళ్లని వెళ్లనీయకుండా అడ్డగించి ప్రాణాలు హరిస్తున్నావే- తప్పు కాదా? వాళ్లంతా కలిసి నీ మీద దాడి చేసి, కర్రలతో బాదితే నీ ప్రాణం ఏమవుతుందో ఆలోచించావా? ప్రజలు ఓరిమి సహించినంత కాలం సహిస్తారు. ఎప్పుడో నాడు నీ పుట్టమీద పడి, నీ పొట్టమీద కొడతారు. జాగ్రత్త" దానికా పాము వినయంగానే జవాబిచ్చింది. 'మహాముని! మనుషులంటే నాకు భయం. ఏనాటికైనా వాళ్ల వల్లనే నా ప్రాణానికి ముప్పుందని నాకు తెలుసు. నా తలిదండ్రుల్నీ తాతముత్తాతల్నీ ఈ నీచమానవులే పొట్టన పెట్టుకున్నారు. అంచేతనే, నేను కనిపించిన మనిషిని విడిచి పెట్టడం లేదు"


సన్యాసి నవ్వాడు. "ఏ మనిషైనా తనని నువ్వేమీ చెయ్యవని నమ్మితే, అతను నిన్నేమీ చెయ్యలేడు, చెయ్యడు. మీ జాతంతా కాటు వేసే జాతే కనక, వాళ్లు భయపడి మిమ్మల్ని చంపుతున్నారు. నువ్వు ఎవర్నీ ఏమీ చెయ్యకుండా అహింసావ్రతం అవలంబించు. వాళ్లూ నిన్నేమీ చెయ్యరు. ఇక నుంచి నిండు ప్రాణాల్ని తియ్యకుండా అహింసా మూర్తివై వుండు- నీకూ క్షేమం, ప్రజలకూ క్షేమం" అని హితవు చెప్పి సన్యాసి వెళ్లిపోయాడు. పాము ఆలోచించింది. సన్యాసి చెప్పిన మాట విని చచ్చిన పాములా పడి వుందామని తీర్మానించు కుంది.

ఆ క్షణం నుంచి దారి కాయడం మానేసింది. ఒక మూలగా ముట్టముట్టుకుని పడుకొని వుండడం ఆరంభించింది. పాము కనబడ్డం లేదనీ, ఓ మూల నిశ్శబ్దంగా నిద్రపోతోందని గ్రామప్రజలు తెలుసుకొని నిర్భయంగా తిరగడం ఆరంభించారు. క్రమేణా పాము పక్క నుంచే నడవడం, దాన్ని దాటుకుంటూ వెళ్లడం మొదలు పెట్టారు. పిల్లలు దాని చుట్టూ గోలచేస్తూ తిరగసాగారు. తోక పట్టుకుని లాగసాగారు. మరికొందరు చిన్న చిన్న రాళ్ళు విసరసాగారు. ఎవరేం చేసినా ఆ సర్పరాజు ఓర్చుకున్నాడే గానీ 'పల్లెత్తు' పడగకూడా ఎత్తడం లేదు. అంతటి భయంకర సర్పం ఇలా సాధు జంతువు అయిపోవడం ప్రజలందరికీ



ఆశ్చర్యం వేసింది.

రాను రానూ పెద్దలూ పిల్లలూ కూడా పాముతో చెలగాటం మొదలు పెట్టారు. తోకపట్టుకొని బరబరా లాక్కొచ్చి ఇంకో మూలపడేయడం, ముళ్ల డొంకల మీద నుంచి దొర్లించడం, నలుగురైదుగురు కలిపి పైకెత్తి కింద పడేయడం లాంటి వక్ర చేష్టలన్నీ చెయ్యసాగారు. ఎవరు ఎన్ని విధాల హింసించినా బాధించినా సహించి ఊరుకుందే గాని, ఆ సర్పం నోరు మెదపలేదు.




అలా, గ్రామ ప్రజల బాధల్ని తట్టుకోలేక జీవచ్ఛవమైపోయి, ఓ మూలపడి వుండగా, ఆనాటి సన్యాసి మళ్లీ ఆటువేపు వచ్చి పాముని పలకరించాడు. చాలాకాలం తర్వాత, పడగెత్తి సన్యాసిని చూసి "మహాత్మా! మీ సలహా పాటించాను. మీకిచ్చిన మాట ప్రకారం చచ్చిన కుక్క కంటే హీనంగా పడి వున్నాను. ఈ మనుషులు సామాన్యులా! నాకు రెండు నాలికలున్నా ఒక్క మాట కూడా మాట్లాడను. కాని ఒక్క నాలిక గల ఈ మనుషులు వెయ్యి నాలుకలతో మాట్లాడ గల శక్తి సంపన్నులు. చెప్పేదొకటీ, చేసేదొకటీ! నన్ను నానా హింసలు పెడుతున్నారు. నేనేమీ అనకపోయినా, బాధించి ఆనందిస్తున్నారు. మీ మాట వినినందుకు నాకీ శిక్ష ఏమిటీ? హాయిగా బతికిన దాన్ని బతకనివ్వకుండా నాకీ బాధలు, తావులు ఎందుకు? నేను కాటు వేస్తే కూడదన్నారే, ఇప్పుడు చెప్పండి! నేను ఆనాడు చేసినది తప్పా! ఒప్పా?" అని ఫీలనేసి అడిగింది. సన్యాసి నవ్వాడు. "నువ్వు అన్నది నిజమే. మనిషి ప్రవృత్తే అంత! కదలక మెదలక పడివున్న వాళ్లని హింసించడం రాక్షస నైజం! అది, ఇవాళ మానవనైజం అయిపోయింది! కానీ ఒకటి, నువ్వు వాళ్లని కరవడమో, కాటు వెయ్యడమో వెయ్యొద్దన్నాను గాని, 'బుస' కొట్టవద్దన్నానా! వాళ్లు నీ దగ్గర కొచ్చినప్పుడు నువ్వు గట్టిగా బుస్సుమన్నా నముకో, తుస్సుమని పారిపోతారు. అహింస అని కూచుంటే, అనాగరిక మానవులు ఊరుకోరు. బుసకొట్టడం నీ ఆత్మరక్షణ. నిన్ను బాధించడానికొచ్చిన వాళ్లని బెదిరించకపోతే ఎలా! ఇక మీదట నీ దగ్గరగా ఎవరొచ్చినా, బుస్సుబుస్సు లాడు- చాలు. నీ ఛాయలకే ఎవరూ రారు" అని హితవు చెప్పి ఆ యోగి వెళ్లిపోయాడు. పాము బుస్సుమన లేదు, ఇస్సుమనలేదు. పుట్ట మీద చుట్ట చుట్టుకుని కూచుని దీర్ఘంగా ఆలోచించింది. ఈ మనుషులే సాధువుల్ని క్రోధుల్ని చేస్తారు. హింస ద్వారా అహింసని రెచ్చగొట్టి హింసని సృష్టిస్తారు. వీళ్లలో దయాదాక్షిణ్యాలు లేవు. నేను ఆనాడు చేసిందే సత్యం. అలా చేస్తేనే ఈ మనుషులు చచ్చినట్టు పడి వుంటారు. వీళ్లకి సాధుత్వం, అహింస పనికిరావు. బతికి వున్న పాముని చంపి, రాతి పాముకి పాలు పోసే ఇటువంటి మనుషుల మధ్య మెసలడం నాకే సిగ్గు చేటు! అయినా, నా అంతస్తేమిటి- వీళ్ల అర్హతేమిటి! వీళ్లకెవరికీ లేని అర్హతలూ ఘనతలూ నాకున్నాయి. మహాశివుడి కంఠాన్ని సెవనేనుకోగలిగే గొప్పదనం నాకుంది. మహావిష్ణువుకు పాన్పును కాగలిగే మహత్వం నాకుంది. అంతటి ఉన్నత పదవుల్లో వున్న నేను- ఈ నీచ మానవుల పంచన చేరి, ఇలా పడి వుండడం నా అవివేకం! ఏ మహారణ్యంలోనో మహారాజులాగా జీవించక, ఈ సంకుచిత విష సర్పాల మధ్య పడివుండడం నా పొరపాటు" అలా ఆలోచించి, ఆ సర్పరాజు 'ఛూ' అన్నట్టుగా ఓ పెద్ద బుసకొట్టి, ఏ నరుడి కంటా పడకుండా ఆ రాత్రే పట్టడవికి పడిచిపోయింది! ●



R. S. KRISHNAN, M.Sc.: M.Ed., Tiruchi, Daughter Miss RUKMANI Got Ist Class in B.A. Using 'ANAC'

# కన్న బిడ్డలను నిందించరాదు

దిగువ సూచించిన పట్టికలో ఒక కారణమై యుండవచ్చుగదా!

- పలుమార్లు చదివినను, చెప్పినను గ్రహించేశక్తి క్షీణించి మంద కొడి తనముగా యున్నారా!
- శ్రద్ధగా చదివి పరీక్షలు వ్రాయుటకు వీలులేక బెదురుపుట్టుచున్నదా!
- జ్ఞాపకశక్తి క్షీణించి యున్నారా! చదువు అనగానే గగుర్పాటుతో తప్పించుకొంటున్నారా!
- శరీరకముగా గాని మానసికంతో నీరసించి కృశించి యుంటున్నారా!
- మతిమరుపువలన వస్తువులు పెట్టిన చోటును మరచి నానా అవస్థలకు గురియగుచున్నారా!

మనస్సు విరక్తి చెందినవారికి నిరుత్సాహమతులకు గుణపరచునది

ANAC®

- సాగర్ హెూమియో క్లినిక్ కదిరి, అనంతపూర్ జిల్లా
- కృష్ణా హెూమియో స్టోర్స్ 26-6-17 సన్యాసి రాజు స్ట్రీట్ గాంధి నగర్, విజయవాడ-3.
- హరితా హెూమియో స్టోర్సు షాప్ నం. 9-68A దిల్‌సుఖ్ నగర్, హైద్రాబాద్-506 660
- సాగర్ హెూమియో స్టోర్సు అబిడ్ రోడ్, హైద్రాబాద్. ఫోన్ నెం: 45374
- వేంకటేశ్వర ఆయుర్వేద, జ్యోతిషాలయము, 326, తిలక్ రోడ్, తిరుపతి-517 501.
- సదాశివ మెడికల్ హాల్, హెూమియో డీలర్స్, ట్రంక్ రోడ్డు, నెల్లూరు-1
- స్వామి హెూమియో క్లినిక్ & స్టోర్స్, వేంకటేశ్వర టాకీసు ఎదురుగా, గుంతకల్లు-515 801.
- శ్రీనివాసా హెూమియో స్టోర్సు, 4/358-B1, నాగరాజపేట, కడప-516 001
- బాలాజీ మెడికల్ స్టోర్సు, కందుకూరు, ప్రకాశంజిల్లా-523 105
- స్వాతి ఏజెన్సీస్, హెూమియో మెడికల్ షాప్, తుని రోడ్డు, నర్సీపట్నం-531 116, విశాఖజిల్లా
- శ్రీనివాసా హెూమియో స్టోర్స్, ఇన్‌సైడ్ క్రొత్త అజంతా లాడ్జ్ బిల్డింగ్, పాత బస్‌స్టాండ్ కర్నూలు-518 001 (A.P.)
- నవోదయా ఏజెన్సీస్, కాలేజీరోడ్, సర్కిల్, కదిరి-515 591, అనంతపురంజిల్లా AP
- హెూమియో డ్రగ్ స్టోర్స్, పెద్ద మసీదువద్ద ఒంగోలు-523 001 ప్రొ. డా॥ A. కరీం
- ఉపేంద్ర & కం., హెూమియో కెమిస్ట్స్, మెయిన్‌రోడ్, గుంటూరు-522 003
- హెూమియో మెడికల్ స్టోర్స్, ఏ.వి.ఎన్. కాలేజి డౌన్, విశాఖపట్నం-530 001

పిల్లలకు రూ. 10/- (10 వయస్సు లోపల)
పెద్దవారికి రూ. 15/-
రిజిష్టర్ ఖర్చు: 1 సీసా రూ. 6-00
రిజిష్టర్ ఖర్చుతోసహా M.O. చేయవలెను.
V.P.P. స్వీకరించబడదు.
నకిలీ చూసి మోసపోవద్దు

HOMEO CLINIC & RESEARCH CENTRE 5, FIRST ST., SEETHA NAGAR, NUNGAMBAKKAM, MADRAS-600 034.